# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు


కాగజ్‌నగర్‌టౌన్ : ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న మహిళా ఓటర్లు

కాగజ్‌నగర్, నవంబర్ 30: సిర్పూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఫాతిమా కాన్వెంట్ విద్యాలయంలో ఆయన సతీమణి కోనేరు రమాదేవి, కోనేరు ట్రస్ట్ చైర్మన్, తనయుడు కోనేరు వంశీ, కోడలు మధులిక తమ ఓటు హక్కును గు రువారం వినియోగించుకున్నారు. ఓటు వేసిన అనంతరం తన చేతికు పెట్టిన సిరా చూపిన అనంతరం ఆయ న మాట్లాడారు. నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతం గా మొదలైందని, బీఆర్ఎస్‌ను అభిమానిస్తు కేసీఆర్ నా యకత్వాన్ని బలపరుస్తున్నారని, బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఆయన స్పష్టం చేశారు. తొమ్మిదేళ్లలో ప్రజలకు అందుబాటులో ఉన్న విషయం తెలుసు, ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షామ కార్యక్రమాలు బీఆర్ఎస్ గెలుపుకు దోహదపడుతాయన్నారు. ఎవరెన్ని అభాండాలు వేసినా, సామాజిక మధ్యమాల్లో అబద్ధపు వార్తలు ప్రచా రం చేసినా ప్రజలు నమ్మరని గెలిచి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**• ముగిసిన ఎన్నికల ప్రక్రియ**

కాగజ్‌నగర్, నవంబర్ 30: నియోజకవర్గంలో శాసన సభ ఎన్నికల ప్రక్రియా గురువారం ముగిసింది. నియోజకవర్గంలో ఆయా మండలాల్లో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరుగగా కాగజ్‌నగర్ పట్టణంలోని ఆయా పార్టీల మధ్య గొడవ చెలరేగింది. కాగజ్‌నగర్ పట్టణంలో 54 పోలింగ్ బూత్‌లు, మండలంలో 60 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. కాగజ్‌నగర్ పట్టణంలో కొన్ని పోలింగ్ కేంద్రాలలో రాత్రి వరకు పోలింగ్ జరిగింది. సాయంత్రం నాలుగు గంటల వరకు నియోజకవర్గంలో 71 శాతం పోలింగ్ పూర్తైనట్లు అధికారులు స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణకు పోలీసులు భారి బందోబస్తూ ఏర్పాటు చేశారు.

**• కాలి వేళ్లతో ఓటు వేసిన దివ్యాంగుడు**

కాగజ్‌నగర్, నవంబర్ 30: కాగజ్‌నగర్ పట్టణంలోని చారిగాం రోడ్డుకు చెందిన జాకీర్ పాషా తన ఓటును గురువారం కాలివేళ్లతో వినియోగించుకున్నాడు. పుట్టుకతోనే రెం డు చేతులు లేకపోయినప్పటికీ అతను ఆధైర్యపడకుండా పీజీ పూర్తి చేసి ఆత్మస్థైర్యాన్ని చాటాడు. రాష్ట్రంలో నిర్వహించే శాసనసభ, స్థానిక సంస్థ ఎన్నికల్లో అతను కాలి వేళ్లతోనే తన ఓటు హక్కు సద్వినియోగం చేసుకుం టాడు. భారత రాజ్యంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వి నియోగం చేసుకొని సరైన నాయకుడిని ఎన్నుకోవాలని చెబుతున్నాడు.

**• సమయం దాటిన పూర్తికాని ఓటింగ్..**

కౌటాల, నవంబర్ 30: మండల వ్యాప్తంగా గురువారం జరిగిన శాసనసభ ఎన్నికలు మండల వ్యాప్తంగా సజావుగా సాగాయి. మండలంలోని గుడ్లబోరి, ముత్తంపేట, తలోడి గ్రామాలలో ఈవీఎంలు మోరాయించడంతో పోలింగ్ ఆలస్యమైంది. విజయనగరం గ్రామంలో 176 పోలింగ్ స్టేషన్‌లో ఎన్నికల అధికారుల నిర్లక్ష్యంతో సాయం త్రం 6 దాటిన ఓటింగ్ పూర్తి కాలేదు. దీంతో ఓటు వేసేందుకు ఓటర్లు గంటల తరబడి క్యూలో వేచి చూడాల్సి వచ్చింది. గుండాయిపేటలో పోలింగ్ ఏజెంట్‌లు ఇష్టం వచ్చినట్లు ఇతర బూత్‌లలోకి తిరుగుతున్నారని బీఎస్పీ, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం జరిగింది. కౌటాల 169, 170, తలోడి 181, విజయనగరం 176, గురుడుపేట 183, ముత్తంపేట 156, తాటిపల్లి 159, తుమ్మిహట్టి, బోదంపల్లి, గుండాయిపేట తదితర గ్రామాల్లో పోలింగ్ రాత్రి వరకు కొనసాగింది. కొన్ని చోట్ల ఈవీఎంలు మోరాయించగా మరికొన్ని చోట్ల ఎన్నికల సిబ్బంది వల్ల ఓటింగ్ ఆలస్యమైంది. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కౌటాల సీఐ సాదిక్ పాషా ఆధ్వర్యంలో ఎస్ఐ మధుకర్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లు గంటల తరబడి క్యూలో వేచి ఉన్నప్పటికీ చివరి వరకు ఉండి తమ ఓటును వినియోగించుకున్నారు.

**• ప్రశాంతంగా ముగిసిన పోలింగ్**

దహెగాం, నవంబరు30 : మండలంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 37పోలింగ్ కేంద్రాలుండగా 25992మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో – మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకున్నారు. –శాతం పోలింగు నమోదైనట్లు తహసీల్దార్ కవిత తెలిపారు. ఉదయం 5.30 గంటలకు పోలింగ్ సిబ్బంది మాక్ పోలింగ్ నిర్వహించి 7గంటలకు ప్రారంభించారు. సాయంత్రం 4గంటలకు సమయం ముగిసినప్పటికి దహగాం, అయినం, కల్వాడతో పాటు పలు గ్రామాల్లో ఓటర్లు కేంద్రాల వద్ద లైన్లలో ఉన్నారు. లైన్‌లో ఉన్నవారిని అధికారులు ఓట్లు వేయించారు.

**• 11 గ్రామాల్లో 90 శాతం..**

దహెగాం,నవంబర్30: మండలంలోని గురువారం నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో 11 పోలింగ్ కేంద్రాల్లో 90 శాతంకు పైగా పోలింగ్‌శాతం నమోదైంది.ఖర్జీలో 90 శాతం,కమ్మర్‌పల్లి 90 శాతం,గొర్రెగుట్టలో 95 శాతం, పోలంపల్లిలో 92 శాతం, పెసర్‌కుంటలో 92 శాతం, బ్రహ్మన్‌చిచ్చాల 94, బామనగర్ 93 శాతం, చిన్నరాస్పల్లి 90 శాతం,అమర్‌గొండ 94 శాతం, గెర్రెలో 91 శాతం ఓటింగ్ నమోదు అయింది.

**• మొరాయించిన ఈవీఎం**

మండలంలోనిబోర్లకుంట(258 పోలింగ్‌స్టేషన్ నంబర్) గ్రామంలోని పోలింగ్ క్రేంద్రంలో ఈవీఎం మొరాయించింది. పోలింగ్ సాగుతుండగా ఉదయం 11.9 గంటలకు మొరాయించగా అధికారులు మరో ఈవీఎంను తెప్పించే సరికి మధ్యాహ్నం 1 గంటకు తిరిగి ఓటింగ్‌ను కొనసాగించారు. 2గంటలు ఓటర్లు లైన్‌లోనే వేచి ఉన్నారు.

**• బెజ్జూర్‌లో రాత్రి వరకు కొనసాగిన పోలింగ్**

బెజ్జూర్, నవంబర్ 30 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం జరిగిన పోలింగ్ రాత్రి 9.00 వరకు కొనసాగింది. మండలంలోని మొత్తం 29 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటలకే ప్రారంభమైన పోలింగ్ తొలుత పోలింగ్ నెమ్మదిగానే కొనసాగింది. గ్రామీణ ప్రాంతాల్లో మధ్యాహ్నం వరకు ఆయా పోలింగ్ బూత్‌లలో ఒకే సారి మహిళలు, పురుషులు ఓటు వేయడానికి రావడంతో ఆయా కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరారు. రెబ్బెన, బెజ్జూర్, సలుగుపల్లి, కుశనపల్లిలో ఈవీఎంలు మొరాయి ంచడంతో రాత్రి వరకు పోలింగ్ కొనసాగినది. ఆయా కేంద్రాల్లో వృద్ధులు, దివ్యాంగులు మహిళలు సైతం ఓటు హక్కును వినియోంగించుకోవడానికి ఆసక్తి చూపారు. సుమారు 80 శాతానికి చేరువగా పోలింగ్ జరినగినట్లు మండల ఎన్నికల అధికారి భూమేశ్వర్‌రావు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఎస్ఐ విక్రమ్ ప్రత్యేక పోలీసు బలగాలతో బందోబస్తు నిర్వహించారు.

కాగజ్‌నగర్‌టౌన్ , నవంబర్ 30 : రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2023 గురువారం జరిగాయి. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్యూలో నిలబడి ఓటును వినియోగించుకున్నారు. సమయం దాటినా కొంత మంది ఓటర్లు క్యూలో ఉండడంతో వారికి ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. మొదటి సారిగా ఓటు వచ్చిన యువతీ యువకులు ఉత్సాహంగా ఓటు వేశారు.

**• రాత్రి 8 గంటల వరకు కొనసాగిన పోలింగ్**

సిర్పూర్(టీ), నవంబర్ 30 : సిర్పూర్(టీ) మండలంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన అసెంబ్లీ సాధారణ ఎన్నికలు సాయంత్రం 4 గంటలకు ముగిశాయి. సిర్పూర్(టీ) మండలంలో మొత్తం 30 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలకేంద్రంలోని 126, 128 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సిబ్బంది అలసత్వంతో పోలింగ్ చాలా ఆలస్యమైంది. దీంతో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అదేవిధంగా మండలంలో అక్కడక్కడ చిన్న, చిన్న సాంకేతిక సమస్యలు మినహా మండలంలో ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. మండలంలోని పోలింగ్ సరళిని గురువారం అభ్యర్థి కోనేరు కోనప్ప పరిశీలించారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేననీ ఆశాభావం వ్యక్తం చేశారు.

**• ఓటు హక్కును వినియోగించుకున్న నియోజకవర్గంలోని తొలి ఓటరు**

సిర్పూర్(టీ) నియోజకవర్గం కాగజ్‌నగర్ మండలంలోని మాలిని గ్రామానికి చెందిన సిర్పూర్(టీ) నియోజకవర్గ మొట్టమొదటి ఓటరు ఆత్రం రంభాబాయి గురువారం తన ఓటు హక్కును వినియోగించుకుంది. ఆత్రం రంభాబాయి మాలిని గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకుంది. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.


సిర్పూర్(టీ): ఓటును వినియోగించుకున్న తొలి ఓటరు ఆత్రం రంభాబాయి


ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికివస్తున్న దివ్యాంగుడు


బెజ్జూర్: మండల కేంద్రంలో ఈవీఎం మొరాయించిన బూత్ 216 వద్ద భారీగా బారులు తీరిన మహిళా ఓటర్లు


బెజ్జూర్: మర్తిడిలో పోలింగ్ బూత్ వద్ద ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు


చింతలమానేపల్లి: మొదటి సారి ఓటు వేసేందుకు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రానికి వచ్చిన యువతులు


కౌటాల: విజయనగరంలో ఓటింగ్ మిషన్ ఆలస్యం కావడంతో ఓటు వేసేందుకు వేచి చూస్తున్న ఓటర్లు


చింతలమానేపల్లి : గూడెం గ్రామంలో ఓట్లు వేసేందుకు బారులు తీరిన గ్రామస్తులు


దహెగాం: నాలుగు గంటల టైం ముగిసినప్పటికీ ఓటు వేసేందుకు క్యూ లో ఓటర్లు


కౌటాల: కౌటాల పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు..